క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున లింగగిరి రోడ్డు, ముత్యాలమ్మ గుడి, పీర్ల కొట్టం ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ రాంప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కోదాడ మండల పరిధిలో..

కోదాడరూరల్ : మండల పరిధిలోని కూచిపూడి, తొగర్రాయి, గుడిబండ, అడ్లూరు గ్రామాల్లో విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్నందున ఆయా గ్రామాల్లో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 10 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ రూరల్ ఏఈ ఎస్‌కె.సైదా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

భగవద్గీత పారాయణం పోటీల్లో గోల్డ్ మెడల్



సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా గోల్డ్‌మెడల్, సర్టిఫికెట్ అందుకున్న లక్ష్మి

గరిడేపల్లి : కర్నాటక రాష్ట్రంలోని మైసూర్ నగరంలో ఆధ్యాత్మిక కేంద్రమైన సచ్చిదానంద ఆశ్రమంలో నిర్వహించిన భగవద్గీత పారాయణ స్పర్థలో గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన పాలిశెట్టి లక్ష్మి భగవద్గీతలోని 700 శ్లోకాలను అర్థంతో పాటు స్పష్టతగా, భావప్రకాశంగా పారాయణం చేసి ఉత్తమ శ్రేణిలో నిలిచారు. ఈ సందర్భంగా సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా గోల్డ్‌మెడల్, సర్టిఫికెట్ పొందారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడు తూ.. తన భర్త శ్రీనివాస్ ప్రోత్సాహం, తోడ్పాటుతో సాధన చేసి పోటీలో అగ్ర స్థాయిలో నిలిచినట్లు పేర్కొన్నారు. నేటి యువత భగవద్గీత వైభవాన్ని తెలుసుకోవాలని ఆమె సూచించారు.

మునగాల ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా సత్యనారాయణ

మునగాల : మునగాల ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా ప్రస్తుతం డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న సత్యనారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల విధుల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి బదిలీపై వచ్చి మునగాల తహసీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న వి.ఆంజనేయులు తిరిగి యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీ అయ్యారు.

డీవైఎఫ్ఐ పట్టణ కమిటీ ఎన్నిక



డీవైఎఫ్ఐ పట్టణ నూతన అధ్యక్ష, కార్యదర్శులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని సీపీఎం కార్యాలయంలో సోమవారం డీవైఎఫ్ఐ పట్టణ కమిటీ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇందిరాల నరేష్, ప్రధాన కార్యదర్శిగా మీసాల వీరబాబు, ఉపాధ్యక్షుడిగా రామాల అనిల్, సహాయ కార్యదర్శిగా గొబ్బి అబ్రహం, కోశాధికారిగా నక్కెనబోయిన శంకర్‌తో పాటు మరో 9 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన్, నాయకులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, శీలం శ్రీను, ఆర్.మురళి, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్, ఎస్ఐపై కలెక్టర్‌కు ఫిర్యాదు

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలో ఇసుక అక్రమ నిల్వలపై ఫిర్యాదు చేసినా పట్టించుకోని తహసీల్దార్, ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన గుండ్ర శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఈమేరకు సోమవారం సూర్యాపేటలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. నేరేడుచర్లలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో పద్మావతి వెంచర్ వద్ద పెద్ద మొత్తంలో ఇసుక అక్రమ నిల్వలు ఉన్నాయని తహసీల్దార్‌కు రాతపూర్వకంగా వినతిపత్రం ఇచ్చినా స్పందించలేదని, ఆ ఇసుక తమ పరిధి కాదని చెప్పారని అన్నారు. ఇసుక నిల్వ చేసిన వ్యక్తి అక్కడి నుంచి తరలించే ప్రయత్నం చేయగా 100 నంబర్‌కు సమాచారం అందించామని, దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని ఫొటోలు తీసుకుని వెళ్లిపోయారని ఎలాంటి చర్యలు తీసుకోలేదని వివరించారు. ఇసుక నిల్వలపై ఫిర్యాదు ఇస్తే తీసుకోవడానికి నిరాకరించాడని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా సోమారం, చిల్లేపల్లి వద్ద గల మూసీ నది నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా 100 నుంచి 120 ట్రిప్పుల ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని తెలిపారు. ఇసుక మాఫీయాను నియంత్రించాలని కోరారు.

కరపత్రం ఆవిష్కరణ

హుజూర్‌నగర్ : జూన్ 5వ తేదీన నిర్వహించబోయే అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ప్రజా కళాకారుడు బాదె నరసయ్య కోరారు. సోమవారం పట్టణంలో పలువురు కార్మికులతో కలిసి ఆయన కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్, వెంకటనారాయణ, రాములు, వెంకన్న, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

చిలుకూరు : అర్హత కలిగిన ప్రతి పేదవాడికి పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి అన్నారు. కోదాడ మండలం బాలాజీనగర్ నుంచి చిలుకూరు మండలంలోని జానకీనగర్, దూదియా తండా, సీత్లాతండా, నారాయణపురం మీదుగా కోదాడ మండలం బీక్యాతండా వరకు ఆర్‌అండ్‌బీ నిధులు 20 కోట్ల 40 లక్షల రూపాయలతో చేపట్టిన డబుల్ లైన్ బీటీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం చిలుకూరు మండలం నారాయణపురం గ్రామంలో ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మొదటి విడతలో ఇల్లు రాని వారు ఆందోళన చెందొద్దని, విడతల వారీగా అర్హులందరికీ ఇళ్లు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, పిండ్రాతి హనుమంతరావు, డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదులు, మాజీ ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు, మాజీ ఎంపీటీసీ మండవ చిన్నా, పార్టీ జిల్లా, మండల నాయకులు కొండా ప్రభాకర్, గన్నా ఉపేందర్, వీరబాబు, పల్లా రామిరెడ్డి, యడవెల్లి పుల్లారావు, బైరు భాస్కర్, తిప్పని శ్రీను, వెంకన్న, నరసింహారావు, ఫిరోజ్, వెంకటనర్సిరెడ్డి, పార్టీ నాయకులు, ఆర్‌అండ్‌బీ, రెవెన్యూ, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చిలుకూరు : రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మావతి



కోదాడరూరల్ : కూచిపూడిలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

కోదాడరూరల్ : కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రెడ్లకుంటలో పాలేరు వాగుపై రూ.47.64 కోట్ల వ్యయంతో చేపడుతున్న లిఫ్ట్ నిర్మాణ పనులపై సోమవారం ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కూచిపూడి నుంచి తొగర్రాయి సబ్‌స్టేషన్ వరకు రూ.12.5కోట్లతో డబుల్ రోడ్డు, తొగర్రాయి నుంచి సీత్లతండాకు రూ.8 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులకు సాగు నీటి ఇబ్బందులు తొలగించేందుకు లిఫ్ట్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని రోడ్లన్నింటినీ డబుల్ రోడ్లుగా మార్చుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీఓ సూర్యనారాయణ, ఆర్‌అండ్‌బీ ఈఈ సీతరామయ్య, డీఈ పవన్‌కుమార్, ఏఈ సత్యనారాయణ నాయకులు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, ముత్తవరపు పాండురంగారావు, ఓ.శ్రీనివాసరెడ్డి, సాధినేని అప్పారావు, గంగవరపు లక్ష్మణ్‌రావు, మందలపు శేషు, అమరనాయని వెంకటేశ్వరరావు, సీతరాంరెడ్డి, నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

కోదాడ : ప్రభుత్వ రంగ సంస్థలు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి కోరారు. కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీనగర్ వద్ద రూ.2.50 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కోదాడ నియోజకవర్గంతో పాటు పట్టణంలో ఎక్కడ విద్యుత్ లోఓల్టేజీ సమస్య లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

బస్టాండ్ నిర్మాణ ప్లాన్ మార్చాలి

కోదాడ : కోదాడ ఆర్టీసీ బస్టాండ్ రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా ఉండాలని, బస్టాండ్ భవన నిర్మాణం ప్లాన్ విషయంలో మార్పులు చేయాలని ఎమ్మెల్యే పద్మావతి.. ఆర్టీసీ అధికారులను, బస్టాండ్ ప్లాన్ తయారు చేసిన కన్సల్టెన్సీ బాధ్యులను కోరారు. సోమవారం కోదాడ ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్వహించిన సమావేశంలో రూ..16.5 కోట్లతో నిర్మించనున్న బస్టాండ్ నిర్మాణ పనులపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కన్సల్టెన్సీ తయారు చేసిన బస్టాండ్, భవనాల మ్యాప్‌లను ఆమె పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్లాన్ సరిగా లేదని, నిర్మాణాలను కుదించాలని ఆర్టీసీ ఉన్నతాధికారులు తెలిపారని, దీనిని దృష్టిలో పెట్టుకొని మార్పులు చేయాలన్నారు. ప్లాన్ మార్చి త్వరలోనే పనులు ప్రారంభించే విధంగా చూస్తామని చెప్పారు. సమావేశంలో ఆర్టీసీ ఆర్ఎం జాన్‌రెడ్డి, డీఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కోదాడరూరల్ : రెడ్లకుంటలో లిఫ్ట్ నిర్మాణ పనులపై అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే



కోదాడ : విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

గిద్దెకుంట చెరువు సర్వే పూర్తి

అనంతగిరి : మండలంలోని త్రిపురవరంలో గల గిద్దెకుంట చెరువును సోమవారం రెవెన్యూ అధికారులు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేశారు. గిద్దెకుంట చెరువులో ఓ రోడ్డు కాంట్రాక్టర్ గత కొద్ది రోజులుగా మట్టి తవ్వకాలు చేపడుతుండడంతో ఆదివారం గ్రామస్తులు అడ్డుకున్నారు. ప్రభుత్వ అనుమతులతో నిబంధనల ప్రకారం మట్టి తవ్వకాలు జరిపేలా చూడాలని, చెరువును పూర్తి స్థాయిలో సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు.. రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో సోమవారం డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారి మంచానాయక్ చెరువు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే మంచానాయక్ మాట్లాడుతూ.. గిద్దెకుంట చెరువు మొత్తం 9 ఎకరాల 2 కుంటలు ఉన్నట్లు సర్వేలో గుర్తించామని తెలిపారు. అదేవిధంగా త్రిపురవరం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు సుమారు ఒక ఎకరం చెరువు శిఖం భూమిని ఆక్రమించినట్లు సర్వేలో వెల్లడైందని తెలిపారు. ఈ మేరకు ఆక్రమణదారులకు నోటీసులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. డిప్యూటీ తహసీల్దార్ ఎం శ్రీధర్, ఆర్ఐ వెంకటనగేష్, ఇరిగేషన్ ఏఈ టి.శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



గిద్దెకుంట చెరువును సర్వే చేస్తున్న అధికారులు

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

గరిడేపల్లి : నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు హెచ్చరించారు. మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో గల వరి విత్తన తయారీ కేంద్రాల్లో సోమవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తన స్టాక్, లాట్‌లు, స్టాకు రిజిస్టర్లు, లైసెన్స్‌లు తదితర వాటిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వానాకాలం సాగు సీజన్ ప్రారంభానికి ముందు నుంచే ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా విత్తన కేంద్రాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. నకిలీ విత్తనాలు విక్రయించే కంపెనీలపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విత్తన తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రతి వరి విత్తన రకంపై వ్యవసాయ అధికారుల సర్టిఫికేషన్ తప్పనిసరి అని అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రీతమ్‌కుమార్, ఎస్ఐ చలికంటి నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.



గడ్డిపల్లిలో విత్తన తయారీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న సీఐ చరమందరాజు

నిరంతర సాధనతో సామర్థ్యాలు పెంచుకోవాలి



అల్పాహారం పంపిణీ చేస్తున్న ఎంఈఓ, మున్సిపల్ కమిషనర్

నేరేడుచర్ల : వేసవి శిక్షణ శిబిరంలో నేర్చుకున్న అంశాలపై విద్యార్థులు నిరంతరం సాధన చేసి సామర్థ్యాలు పెంచుకోవాలని ఎంఈఓ పుట్లూరి సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి అన్నారు. సోమవారం జానలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమంలో వారు మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. నేరేడుచర్ల జెడ్పీ హెచ్ఎస్ హెచ్ఎం బట్టు మధు, శిక్షకులు యాదగిరి, ఎం. బాలు, నగేష్, ఉపాధ్యాయులు శ్రీధర్, సత్యనారాయణరెడ్డి, నర్సింహారావు, శ్రీనయ్య, కనకయ్య, వెంకట్‌రెడ్డి, నాగమణి, ప్రసాద్, లాల్ సాహెబ్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవం



గరిడేపల్లి : సర్వారంలో ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు చేస్తున్న సభ్యులు, భక్తులు

గరిడేపల్లి : మండలంలోని సర్వారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల వద్ద నూతనంగా శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి ద్రోణ శ్రీనివాసశాస్త్రి ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవాచనము, గర్తన్యాసము, బీజాన్యాసము, దాతన్యాసము, బింబ దర్శనము, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కీర్తిశేషులు కర్నాటి శంభిరెడ్డి కుమారులు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి విగ్రహాన్ని అందించగా, గ్రామస్తులంతా విరాళాలు ఇచ్చారు. విగ్రహ ప్రతిష్ఠలో భాగంగా స్వామివారి విగ్రహాన్ని ముందుగా గ్రామంలో ఊరేగింపు చేశారు. ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

మట్టపల్లిలో వాసవీ కన్యకాపరమేశ్వరి విగ్రహం..

మఠంపల్లి : మట్టపల్లి క్షేత్రంలో గల ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రంలో సోమవారం శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాన్ని మట్టపల్లి ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, అజప్రదీపారాధన, ఋత్విగ్వరణం, దీక్షాధారణ, మృత్యంగ్రహణం, అంకురార్పణ, వాస్తుపూజ, వాస్తు పర్యగ్నీకరణ, పంచగవ్యాదివాసం, క్షీరాధివాసం, జలాదివాసం, శయనాదివాసం, కుంభస్థాపన, కుంభారాధన, ప్రధాన హోమం, అష్టోత్తర శత కలశ స్నాపన, రత్నన్యాసం, దాతున్యాసం, బింబస్థాపన, గో పూజ, కళాన్యాసం, సామూహిక కుంకుమార్చన, హోమం, పూర్ణాహుతి, మహదాశీర్వచనంతో విగ్రహ ప్రతిష్ఠ పూర్తిగావించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మట్టపల్లి దేవాలయ అనువంశిక ధర్మకర్తలు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు మాశెట్టి అనంతరాములు, గజ్జి ప్రభాకర్, అన్నదాన సత్రం కమిటీ అధ్యక్షుడు మాశెట్టి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడు మధుసూదన్‌రావు, కార్యదర్శి విద్యాసాగర్, ఉపాధ్యక్షులు విశ్వనాథం, ప్రకాశ్‌రావు, నరసింహారావు, వేణుగోపాలరావు, రంగయ్య, కృష్ణమూర్తి, ఆదినారాయణ, అప్పారావు, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం..

మఠంపల్లి : మండలంలోని హనుమంతులగూడెంలో గల నూతనంగా నిర్మించిన రామాలయంలో శ్రీసీతారామ, లక్ష్మణ, ఆంజనేయ విగ్రహాలు, ధ్వజస్తంభం, గ్రామ దేవతలు ముత్యాలమ్మ, అంకమ్మ, పోతరాజుల విగ్రహాల ప్రతిష్ఠోత్సవాలను సోమవారం యాజ్ఞీకులు వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గణపతిపూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాసన, దీక్షాధారణ, యాగశాల ప్రవేశం గావించారు. అదేవిధంగా 20న విగ్రహాలకు జలాదివాసం, ధాన్యాదివాసం, శయనాదివాసం, విగ్రహాల ఊరేగింపు, బలిహరణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. 21 ఉదయం విగ్రహాల ప్రతిష్ఠ, యంత్రబింబ స్థాపనలు, అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యాజ్ఞీకులు లక్ష్మీనారాయణశర్మ, శ్రీరామయ్యశర్మ, రాజశేఖర్‌శర్మ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



మఠంపల్లి : వాసవీమాత విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్న అర్చకులు



మఠంపల్లి : గణపతి పూజలో పాల్గొన్న మాజీ సర్పంచ్ దంపతులు, గ్రామస్తులు

విద్యుదాఘాతంతో మూడు పాడి గేదెలు మృతి



మృతి చెందిన పాడి గేదెలు

నడిగూడెం : విద్యుదాఘాతంతో మూడు పాడి గేదెలు మృతి చెందాయి. ఈ ఘటన సోమవారం నడిగూడెం మండలం నారాయణపురంలో జరిగింది. నారాయణపురంలో సోమవారం భారీ ఈదురు గాలులు వీచడంతో గ్రామ సమీపాన విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. తీగల యుగేందర్‌రెడ్డికి చెందిన రెండు గేదెలు, రణబోతు సైదిరెడ్డికి చెందిన ఒక పాడి గేదె మేత కోసం అటు వైపు వెళ్లగా విద్యుత్ తీగలకు తగిలి విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. మృతి చెందిన పాడి గేదెల విలువ దాదాపు రెండు లక్షల రూపాయలు ఉంటుందని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

600 చదరపు అడుగుల లోపే ఇల్లు నిర్మించుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రభుత్వ నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల లోపే ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకోవాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ పిండిప్రోలు లావణ్య సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో హౌసింగ్ అధికారులతో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటిని నిర్మించుకున్న లబ్ధిదారులకే బిల్లులు అందుతాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ యోగి, కార్యదర్శి ప్రవీణ్, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.



జూమ్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ ఎంపీడీఓ లావణ్య

పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శనీయం



కోదాడ : సుందరయ్య చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు



హుజూర్‌నగర్ : సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో..

కోదాడ : ఉన్నత వర్గంలో జన్మించినా పీడిత వర్గాల పక్షాన పోరాడిన అలుపెరగని యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య అని, ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని పలువురు సీపీఎం నాయకులు కోరారు. సుందరయ్య 40వ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం కోదాడలోని సుందరయ్య భవన్ వద్ద ఆయన చిత్ర పటానికి సీపీఎం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మిట్టగడుపుల ముత్యాలు, దాసరి శ్రీనివాస్, బాలేమియా జాని, సురేష్, కవిత, సతీష్, రామారావు వెంకన్న, నరసయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై సుందరయ్య పోరాటం

హుజూర్‌నగర్ : ప్రజా సమస్యల పరిష్కారానికి పార్లమెంట్‌లో తన గళం వినిపించడంతో పాటు అనేక పోరాటాలు చేసిన మహానేత పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. సోమవారం సుందరయ్య వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భూస్వాముల కుటుంబంలో పుట్టిన సుందరయ్య అణగారిన వర్గాల కోసం పోరాడారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శీలం శ్రీను, దుగ్గి బ్రహ్మం, పి.హుస్సేన్, యోన, మురళి, వీరయ్య, సోమయ్య, వెంకటేశ్వర్లు, వీరస్వామి, త్రివేణి, లక్ష్మి, శ్రీను పాల్గొన్నారు.

కార్మికుల ఆధ్వర్యంలో..

పట్టణంలో రైస్ మిల్లు డ్రైవర్లు, కూలీలు, కార్మికుల యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. సీఐటీయూ నాయకులు శీలం శ్రీను, ఎలక సోమయ్య, తిరపయ్య, లాలయ్య, వెంకటమ్మ పాల్గొన్నారు.

సుందరయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

మునగాల : దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, సీపీఐ(ఎం) వ్యవస్థాపకుడు పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు కోరారు. సోమవారం మండల కేంద్రంలో సుందరయ్య 40 వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి, బచ్చలకూరి స్వరాజ్యం, షేక్ సైదా, జిల్లా నాయకులు దేవరం వెంకటరెడ్డి, మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య, మండవ వెంకటాద్రి, గడ్డం వినోద్, కార్యకర్తలు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌రూరల్ : అమరవరంలో..



మఠంపల్లిలో..

కొక్కిరేణిలో..

మండలంలోని కొక్కిరేణిలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి నందిగామ సైదులు, నాయకులు రావులపెంట వెంకన్న, రావులపెంట బ్రహ్మం, నాగరాజు, ప్రసాద్, నాగలింగం, గురునాథం, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : కమ్యూనిస్టు నేత, స్వాతంత్ర్య సమరయోధుడు పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని సోమవారం నేరేడుచర్లలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం సీనియర్ నేత, మాజీ జెడ్పీటీసీ ముషం నర్సింహ, పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, నాయకులు నీలా రామ్మూర్తి, మీనయ్య, పాతూరి రామ్మూర్తి, వెంకన్న, ఏసు, శ్రీను, కోటయ్య, లింగయ్య, అబ్బాస్ ఉన్నారు.

అమరవరంలో..

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని అమరవరంలో సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ ఆధ్వర్యంలో సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు చందాల భిక్షం, వెంకటరెడ్డి, సైదులు, ఖాసీం, సీతరాములు, బాలసైదులు, తదితరులు పాల్గొన్నారు.

కీతవారిగూడెంలో..

గరిడేపల్లి : కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కె యాకూబ్ అన్నారు. మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో గల సుందరి భిక్షమయ్య భవన్‌లో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తుమ్మల సైదయ్య, సుందరి రమాదేవి, పఠాన్ మైబెల్లి, భిక్షం, మీసాల మట్టయ్య, అర్జున్, శ్రీను, వీరరాఘవయ్య, శ్రీనివాస్, నారాయణ, మట్టయ్య, వెంకటేశ్వర్లు, ధనమూర్తి, జంగయ్య, భూతం నాగరాజు, సూరయ్య, సరిత, పిచ్చమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

మఠంపల్లిలో..

మఠంపల్లి : మండల కేంద్రంలోని మండల సీపీఎం కార్యాలయంలో సోమవారం సీపీఎం జాతీయ నేత పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ నాయకులు పాండునాయక్, బాలునాయక్, రాము, లచ్చునాయక్, అంజయ్య, సాయమ్మ, సుజాత, ముత్యాలు, వినోద్ పాల్గొన్నారు.

నడిగూడెంలో..

నడిగూడెం : దివంగత సీపీఎం నేత పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని సోమవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నత్యనారాయణ, నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఎస్‌కె.లతీఫ్‌బాబు, బీరవల్లి సుధాకర్‌రెడ్డి, కొరట్ల ప్రసాద్ కాసాని వినోద్, కళ్యాణ్, తిరుమల్లి, వీరయ్య, లింగయ్య పాల్గొన్నారు.



మునగాల : సుందరయ్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం శ్రేణులు



నేరేడుచర్లలో..



గరిడేపల్లి : కీతవారిగూడెంలో..

బీసీ మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలి

నడిగూడెం : ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపికలో బీసీ మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు కోరారు. సోమవారం రత్నవరంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు మండవ నాగమణి, కొండా అన్నపూర్ణ, నాగమణి, వెంకటమ్మ, పద్మావతి పాల్గొన్నారు.

హజ్ యాత్రికుడికి సన్మానం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ పట్టణం నుంచి హజ్ (మక్కా) యాత్రకు వెళ్లనున్న ఎస్‌కె రఫిని సోమవారం స్థానిక ఉస్మానియా మసీదులో ముస్లిం మైనార్టీ నాయకుడు అజీజ్ పాషా ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన యాత్ర దిగ్విజయంగా పూర్తి కావాలని ఆకాంక్షించారు. నాయకులు, మత పెద్దలు అబ్దుల్ మజీద్, మక్సూద్ సాహెబ్, రషీద్, మదర్ ఖాన్, సిరాజ్, లతీఫ్, నయీమ్, భాష, బాబా, సుభాని, మీరా, జానిమియా, ఖాజావలి, మోహిన్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



రఫిని సన్మానిస్తున్న ముస్లిం నాయకులు